Regd No. M. 3289

గోలకొండపత్రిక

౧౦౩౨౬౬

ప్రతి సోమ, గురువారములందు వెలువడు జాతీయపత్రిక

సంపుటము ౧౨ } హైద్రాబాదు-దక్కన్ ౨౦ మెహరు ౧౩౪౬ ఫ. శా. శ.౧౮౫౯ ఈశ్వరనామ సంవత్సర శ్రావణ బ ౫ గురువారము { సంచిక ౩౨

మహాత్ముని ఆరోగ్యము

రక్తపుపోటు హెచ్చుట వలన సంపూర్ణ విశ్రాంతి యత్యావసరము

వార్ధా ౨౧ ఆగష్టు.

మద్యపాననిషేధ విషయములో మహాత్ముని సలహా బడయుటకు విచ్చేసిన ఆరోగ్య, మద్యపాననిషేధ మంత్రి యగు డా. గిల్డరుగారు మహాత్ముని ఆరోగ్యము పరీక్షించి వారికి రక్తపుపోటు హెచ్చుటచే సంపూర్ణమగు విశ్రాంతి కలిగించుట యత్యావసరమని తెలిపిరి.

త్యాగములేనిది స్వరాజ్యములేదు

జాతీయ పతాకము ప్రతిగృహముపై యెగురవలయును

మహాత్మా గాంధిగారి ప్రబోధము

కరాచి ఆగష్టు ౨౫

[illegible]

౩౨ ఖైదీలు నిరశనవ్రతము విరమించుకొనుట

కలకత్తా ఆగష్టు ౨౫

అండమాను ఖైదీల నిరశనముతో సానుభూతిగా ఒకమాసమునుండి నిరశనవ్రతము ప్రారంభించిన ౩౨ మంది నిరశనము విరమించుకొనిరి.

[illegible]

అండమాన్ ఖైదీల స్వదేశమునకు రప్పింపగోరుట

రాజకీయ ఖైదీల విషయమై లార్డ్ చార్జీల నిరసనము

[illegible]

సికింద్రాబాద సేనల చైనాయుద్ధ ప్రయాణము

సికింద్రాబాద ౨౨ ఆగష్టు

[illegible]

బొంబాయి మంత్రుల జీతములు

ప్రతినెలకు రు౫౦౦లు, అలవెన్సు

పూనా ౨౪ ఆగష్టు

[illegible] సభ సమావేశము జరిగినది.

బడ్జెటు సమావేశమునందు [illegible] సభయందు [illegible]

[illegible]

బిహారు రాష్ట్రపు మిగులు బడ్జెటు

౭౪ లక్షల మిగులు

పారిశ్రామిక విద్యల ప్రోత్సాహము

పాట్నా ఆగష్టు ౨౪.

[illegible]

నిరశనవ్రతులకు బలవంతాహారము

[illegible]

రాబోవు కాంగ్రెసు మహాసభాధ్యక్షులు

బాబు సుభాష చంద్రబోసు?

కరాచి ఆగష్టు ౨౫

రాబోవు అఖిలభారత జాతీయ మహాసభకు బాబు సుభాషచంద్రబోసుగారధ్యక్షులుగా [illegible]

మాతృభారతీ జయంత్యుత్సవము.

[illegible]

కావలెను

పూనా సేవాసదనము ననుసరించి హిందూస్త్రీలకై "సక్కుబాయి సేవాసదన" మను పేర సంస్థ స్థాపింపబడుచున్నది. అనాథలగు హిందూ వితంతువులు, బాలికలు చేర్చుకొనబడుదురు. వారికి అన్నపానాదులు ఉచితముగా యివ్వబడును. వారలకు [illegible], సంఘసేవయు విద్యయును గరపింపబడును. చదువగలిగిన కార్యనిర్వాహకురాలు నొకరును కావలసియున్నది. సంస్థలో చేరుటకు ఉద్దేశించువారలు దరఖాస్తులు.— డాక్టర్ భరతన్ [illegible]

హైందవధర్మపోలీలు

అబ్దుర్ రజాక్

క్రీ.శ. ౧౬౮౭ లో గోలకొండ సుల్తాను యొక్క సేనానియగు శ్రీమంతుల ద్రోహియై మొగల్ సేనలో చేరినందున అబుల్ హసన్ తానాషా నిరుత్సాహియై ఔరంగజేబు కుమారుడగు షా ఆలం తో బడెను. ౧ కోటి ౨౦ లక్షల రూపాయిల నష్టపరిహార మిచ్చుకొనెను. మరియు మూడు జిల్లాలను వదలుకొనెను. ఇండిపంకర్లతో షాఅలం యొక్క రాజానెదుట దీనుడైనిలిచి క్షమాపణ వేడుకొనెను. అక్కన్న, మాదన్నల తలలుకూడ కానుకలుగా సమర్పింపబడెను. కాని ఔరంగజేబు చక్రవర్తికి తృప్తి కలుగకపోయెను. తానే స్వయముగా ప్రబలసైన్యముతో ఏదో మిష కల్పించికొని గోలకొండను ముట్టడించెను. లంచమిచ్చి కోటలో పితూరీ పట్టెను. బాదుషా వశ్యుడుగాని దళవాయి అబుల్ హసన్ ప్రబలమంతి దమ్మిడీ దమ్మిడీలాగి తాను ధరించునగలను, వేగముల సొమ్ములన్నింటిని ఊడ్చి ఆలంగీరునకు పంపెను అప్పటికిని లాభము లేకపోయెను అబుల్ హసన్ కోటబంధించికొని లోపలకూర్చుండెను అత్యంత విశ్వాసపాత్రుడైన అబ్దుర్ రజాక్ సేనానియయ్యెను, ముట్టడి నెలలపర్యంతము జరిగెను కోటచుట్టునుండు అగడ్తను పూడ్చుటలో వేలకొలది మొగల్ సేన హతమయ్యెను. ఒకచోట మూడు సురంగములు చేసి తుపాకిమందునింపి అంటించిరి అవుండు వెనుకకురిగి మొగలుసైన్యముచే చంపెను, అబ్దుర్ రజాక్ కడవరకే కావిని గుర్తించి కోటలోపలినుండి సురంగములు చేసి అమందమునకు పేరునింపియుండెను.

ఆలంగీరు అగడ్త నింపుచుండెను వర్షములు వచ్చి అంతయు కొట్టుకొనిపోయెను మరల ప్రారంభించెను, అబ్దుర్ రజాక్ సమయమునిపెట్టి తటాలున కొంతసేనతో మొగలులపైబడి నాశనము చేసిపోవుచుండెను. వీడే మహాప్రబలుడని ఆలంగీరు గ్రహించి అబ్దుర్ రజాకునకు స్వహస్తాక్షరితో జాబుపంపెను తనకు సహాయము చేసినట్లైన రజాకునకు ఉన్నతోద్యోగము నిత్తునని. రజాక్ తనసైన్యమునంతయు జోడించి చేర్చి ఆలంగీరుళేఖను చదివి వినిపించి ప్రత్యుత్తరముగా దానిని చించి గాలికి విడిచెను.

ఆలంగీరు సేనానియగు ఫిరోజుజంగ్ కొన్నాటిరాత్రి కొందరితో కోటగోడలకు నిచ్చెనలువేసి యెగబ్రాకెను కొందరు కోటగోడలపై చేరిరి. ఇక్కడవారు నిచ్చెనలపై నెక్కుచుండిరి అప్పుడు కోటలోని యొక కుక్క వారినిచూచి భౌ భౌ రావములతో కోటలోని వారిని మేల్కొలిపెను. శత్రువులు కందకములోనికి పారవేయబడిరి అబుల్ హసన్ ఆ కుక్కకు బంగారు మెడపట్టి బంగారుగొలుసు వేయించెను. జరీకుడుతా తొడిగించెను పైగా దానికొక సర్దారునిగా చేసి తనవెంటనే యుంచుటకై ఆజ్ఞయిచ్చెను. ద్రోహియగు ఇబ్రహీంఖానుకు సేనానికిన్ని విశ్వాసముతో కలాంకలమైనను లేకపోయెను! భారతదేశములో కుక్కలకున్న నీచాతినీచులగు దేశద్రోహులు చరిత్రలో అడుగడుగునకు తటస్థించుచుందురు

మరల ఆలంగీరు రజాకుతో రహస్యప్రత్యుత్తరములు నడిపెను కాని అవీరుడు తాను తుదివరకును కర్బలాలో పైగంబరుని మనుమలకై ప్రాణములిచ్చిన వారివలె పోరాడెదనని జవాబిచ్చెను.

పరిస్థితులిట్లుండ ౨౨ సెప్టెంబర్ ౧౬౮౭ నాటిరాత్రి అబ్దుల్లాఖాన్ అనునీచుడు అబుల్ హసనుకుద్రోహియై ఔరంగజేబు లంచములకు గురియై తాను కావలియున్న దిడ్డివాకిలి తెరచి శత్రుసైన్యమును లోపలికివదిలెను అబ్దుర్ రజాక్ వార్తవినవెంటనే పంగడెంమువందిని మాత్రమే వెంటతీసికొని శత్రువులపైబడెను ఒక వేయిమందిలో ఎదుటపడినవారిని తునుముచు బాటచేసికొని పోవుచుండెను. పైభాగమునకుపోయి సైన్యములకూర్చికొని ద్వారము అను బంధింప గోరుచుండను కాని ఒక్కడు వేయిమందిపై ఏమిచేయగలడు శరీరమున ౭౦ గాయములు తగిలెను. ఇంకను లోబడకుండెను. తుదకు స్మృతితప్పి గుర్రమునుండి గిర్రునక్రింద పడిపోయెను. ఆలంగీరుకోటను వశపరుచుకొనెను అబుల్ హసన్ తనకాలము సమీపించెనని గుర్తించి జనానాలోనికిపోయి భార్యలందరను కౌగలించుకొని తనదప్పులన్నిక్షమింపుమని వేడికొని ప్రశాంతము గాతనసింహాసనముపై కూర్చుని శత్రువుల నెదుర్కొనుటకై నిరీక్షించుచుండెను శత్రువులు వచ్చుటలో ఆలస్యము చేసినందున తన భోజనముకూడ తెప్పించుకొని సింహాసనముపైననే భుజించెను కొన్ని ఘడియలలోనే అతడు ఖైదియయ్యెను

అబ్దుర్ రజాక్ రెండుదినాలవరకు పడినచోటనే స్మృతితప్పియుండెను. అతనిని తర్వాత గుర్తించి రహుల్లాఖాన్ అనునతడు తనయింటికి తీసికొనిపోయి చికిత్సచేయించెను కొంతకాలమునకు గాయములన్నియు మానిపోయెను

బహుకాలమువరకు ఔరంగజేబు అతనిని గౌరవించుచు తన సేనానాయకత్వము వహించుటకై పలుమారు ప్రార్థించెను

ఇతరసర్దారులు ప్రోత్సాహము చేసిరి తుదకు ఎంతయో నిర్బంధముపై ఆలంగీరుసేన నంగీకరించెను

ద్రోహముచేసి గోలకొండ రాజ్యనాశనము నకు కారకుడైన అబ్దుల్లాఖానుకు ప్రతిఫలముగా ఆలంగీరు హానితల నరికించెను

—

ఇందుమతి

మార్వాడ్ నీమ హిందువులకు పవిత్రక్షేత్రమై యుండదగినది కాని యదేమిచిత్రమో హిందువులు అనేక తీర్థస్థలాలను దర్శించుకొందురు కాని హిందూ మతరక్షణార్థమై బాలురు వృద్ధులు, స్త్రీలు, పురుషులు, రాజులు, రౌతులు అందరును రెండు మూడునూర్ల ఏండ్లవరకు తమ ప్రాణములను బలిగా నర్పించుచు వచ్చినట్టి దివ్యక్షేత్ర రాజమగు మార్వాడును నే దెవ్వరును చూడ గోరరు.

ఈ మార్వాడ్ రాజపుత్ర రాజులలో అమరసింహుడు, భల్లూసింహ్, ఎట్లు తమ తమ యవక్ర విక్రమమును ప్రపంచమునకు ప్రకటించిరో యది యెన్నిమారులు వినినను తనవితీరని చరిత్రయై యున్నది

అమరసింహుని తమ్ముడే జశ్వంతసింహ. ఇతడు ఔరంగజేబు, ఆలంగీరు పాదుషా కాలమువాడు, ఇతని పరాక్రమము ఔరంగజేబు పలుమారులుచవిచూచి నష్టపడియుండెను. రెండు మూడుమారులు ఔరంగజేబుయొక్క సైన్యము నే రూపించి యుండెను ప్రతిపర్యాయము ఆలంగీ రాతనికి ఉన్నతపదవు లిచ్చుచునే నచ్చెను!

"ప్రయోజనా ప్రేరితయా ప్రభూణాం

ప్రాయశ్చలం గౌరవ మాశ్రితేషు"

ఔరంగజేబువంటి రాజనీతిజ్ఞుడు హిందూస్థానమున పుట్టలేదు. ఒకాలా ఇకపుట్టడేమో! చతురుపాయములకు ప్రతిపక్ష వీరుడు బౌంగ కుంటిన జతనివద్ద పంచమతంత్ర మొకటియుండెను. అది ఒక చిన్నడిబ్బి! విసము పెట్టుటయే! ఈ ప్రయోగము మన జశ్వంతసింహునిపై ప్రయోగించెను. జశ్వంతసింహుని పెద్ద కుమారుడు కంటకుడేయని తనయాస్థానమునకు పిలిపించికొని పాపిష్ఠుడై బాగుగా ఆదరించి మన్నించి ఒకమంచి కవచమును బహూకరించి తనయెదుటనే ధరింపగోరను ఒక ఘడియలో ఆ యువకుడు విషదిగ్ధమైన కవచముచే ఘోర మరణము నొందెను.

జశ్వంతసింహుని స్నేహితుడును అంబరు పాలకుడను మిర్జారజాకును నిదే ప్రయోగము కావించెను.

జశ్వంతసింహుని మరియిరువురు కుమారులది వరకే మడిసియుండిరి జశ్వంతునిభార్య ఇందుమతి. శూరనారి. ఒక తడవ యుద్ధములో తన పరివారము హతముకాగా భర్తయగు జశ్వంతుడొక్కడే గాయములతో మార్వాడు రాజధానికి తిరిగివచ్చినవార్తవిని ఇందుమతి నగర ద్వారములను బంధించి "నాభర్త పిరికివాడు కాడు. రణరంగములో వీపుచూపువాడు కాడు. ఈ వచ్చిన పిరికివాడెవ్వడో నేనెరుగను" అని తలుపులు మూసి కూర్చుండినట్లు వినంగను. ఔరంగజేబుయొక్క మిత్రద్రోహము చేతను విషప్రయోగము చేతను తనభర్త చనిపోగా తానును సహగమనము చేయ సిద్ధమయ్యెను కాని ఆమె గర్భవతిగా నున్నందున అందరును వలదని ప్రార్థించిరి. కొంతకాలమున కామె లాహోరు నగరములో "అజితసింహుని" కనెను. శిశువును తీసుకొని మార్వాడు వెళ్లుటకు ఆమెయు ఆమె వెంటనుండిన ౨౫౦ మంది పరివారమును సంసిద్ధులైరి ఢిల్లీమార్గమున పోవలసివచ్చెను ఈ శిశువునుగూడ తన ప్రసిద్ధ మాలిక ప్రయోగమునకో మరియొట్లో హతమొనర్చుటకై ఆలంగీరు చక్రవర్తి నిశ్చయించి యుండెను. మార్వాడువీరులకు ఈ బాలుడొక్కడే మిగిలిన రాజకంఠాంకురము. ఈ ౨౫౦ పరివారమునకు హాదుహాగారి చేయని హాస్యానములు లేనేలేవు తర్జనభర్జనములతోను అంచములతోను, జాగీరుపదవు ప్రదానములతోను తుదకు బీహారుడు రాజ్యమే అందరికము చేయుదు ననునాశతోను—తనకు తోచిన సకలనీతి విధానములు నన్నింటను వారిని భ్రమపెట్టెను కాని ఈ ౨౫౦ మందియెదుట మృత్యుదేవతాస్వరూపము తాండవించుచుండినను ఒక్కరైనను ద్రోహమునకు సిద్ధపడకపోయిరి.

తుదకు ౫౦౦౦ తో భటుల ఫౌలాద్ ఖాన్ అను మొగల్ సేనాని రాజపుత్రుల సుబారమును చుట్టుముట్టి ముట్టడించెను వీరి రాకను ముందే యెరిగినందున ఇందుమతి తనశిశువును ముకుందదాసు ఖిచీ అను విశ్వాసివెంట బంపియుండెను. ఫౌలాద్ ముట్టడించినవెంటనే రాజపుత్ర శిబిరములోనుండిన స్త్రీలు అగ్నిలోబడి భస్మమైరి. ఒక్క ఇందుమతి మాత్రమే స్త్రీలలో మిగిలియుండెను. ఆమెవెంట సుర్గాదాసు రాథోడ్, రఘునాథదాసుభట్టి, హరనాథసింగు, రంఛోడ్దాసు అనువీరులును తక్కిన పరివారమును అంతయుకలిసి ౨౫౦ యుండిరి ఇందుమతియు ఆమె భటులును ౫౦౦౦ శత్రుసైన్యముపైబడిరి పోరు ఘోరమయ్యెను. మొగలులకు సంఖ్యాబలముచే నిర్లక్ష్యము రాజపుత్రులకు ఆత్మీయ శక్తి సామర్థ్యము అందలి విశ్వాసముచే నిర్భయము. పైగా మృత్యువునే లెక్కపెట్టని వారు. ఇందుమతి సైన్యాగ్రమునకే యుండెను తన పట్టాకత్తిని తీవ్రముగా ప్రయోగించుచు సమరాశ్వమును మొగలుసేనలో నురికించుచు కంఠముల తెగవేయుచు శత్రుసేనలో సందుచేసికొని పోవుచుండెను. ఆమెనే లక్ష్యముగానుంచికొని ఇతరవీరులును పోరుచు శత్రుమూకను ప్రచండ వాతోద్ధూత పర్ణరాశినిబోలె చెదరగొట్టి తప్పించికొని వెళ్లిపోయిరి, కాని ౨౫౦ మందిలో ౨౦౦ మందికిపై హతమైరి గాయములతో చాలక మిగిలినవారిలో మహారాణీ ఇందుమతియు, ముందు ప్రసిద్ధుడు కానున్న దుర్గాదాసు రాథోడును, భాసురహరనాథసింగును నుండిరి

ఒక స్త్రీ తన వేలకొలది సైన్యమును ఓడించి తప్పించుకొని పోయెనన్న వార్తవిని ఆలంగీరు మండిపడెను

—

సోషలిజము

(ఒక రాజకీయ విద్యార్థి)

ప్రజాస్వామిక యభిప్రాయములు పందొమ్మిదవ శతాబ్దముయొక్క ప్రథమ అర్థభాగమునందు, ఉన్నత విద్యావంతులకు మాత్రము ప్రత్యేకించి యుండెనేది. పరిశ్రమాభివృద్ధి, జనసామాన్యమునందు తీవ్రసంచలనము కలుగజేసి వారిని భూమి (వ్యవసాయము)నుండి కర్మాగారములకు ఈడ్చినది. ముఖ్యముగా బొగ్గుగనుల ప్రాంతములందు అపరిశుభ్రమును అసహ్యమునైనట్టి కర్మాగార పట్టణములందు నివసించునట్టి కార్మికవర్గమొకటి యభివృద్ధి నొందుచుండెను. ఈకార్మికులు తీవ్రముగా మార్పు నొందుచు, నూతన మానసిక పరిస్థితులను బొందుచుండిరి. దుర్బాధచే కర్మాగారముల చుట్టు గుమిగూడిన రైతులకంటెను గృహపారిశ్రామికులకంటెను వీరు వేరుగా నుండిరి ఇంగ్లాండు అన్ని దేశములకంటె ముందే ఈ కర్మాగారములను స్థాపించినది గావున, ఇట్టికార్మికవర్గముగూడా ఈదేశమునందు ప్రథమమునందే ఏర్పడినది కర్మాగారములయందలి స్థితి భయంకరముగానుండెను. కార్మికగృహములు, కుటీరములు, అంతకంటె విహీనముగ నుండుటచే వారు కష్టపరంపరకు లోనైయుండిరి. చిన్న వయస్సుగల బిడ్డలును, మరియు స్త్రీలును చెప్పతరముగా నన్ని గంటలు దినమునకు కృషిసలుపుచుండిరి. కర్మాగారములను, కార్మికుల గృహములను చట్టరూపకముగా నభివృద్ధిచేయు ప్రయత్నములన్నిటిని యజమానులు తీవ్రముగా ప్రతిఘటించిరి స్వంత ఆస్తిని పొందు హక్కుయందీవిధానము లోక్యము కలిగించుకొనుటగాదా యని యాక్షేపించిరి. స్వంతగృహముల నిర్బంధ పారిశుద్ధ్యమునుగూడా నిదేకారణముచే నెదిరించిరి, ఇదే విధమైన మానసిక పరిస్థితి భారతదేశమునందలి కర్మాగారముల యజమానుల యందును, భూస్వాములయందే గాక ధార్మిక సాంఘిక ప్రతీకారులయందు, ప్రస్తుతము మనము గాంచవగును వీరు ఎల్లప్పుడును, సంస్కరణములకు అడ్డముగా మతాచారములను నుంచెదరు

నిరాధారుడైన ఆంగ్లేయ కార్మికుడు ఆకలిచేతను శక్తికిమించిన కాయకష్టము చేతను దిన దినము జీవన్మృతుడగుచుండెను. (సెపాల్యాని కు) యుద్ధముల తరువాత దేశములకిపోయి ఆర్థిక మాంద్యమునకు గురియగుటచే కార్మికు లితరుల కంటె నధిక కష్టపరంపరలకు లోనైరి. (ఇటువంటి ఆర్థికపరిస్థితియే యుద్ధానంతరము-ప్రస్తుతము ప్రపంచము అనుభవించుచున్నది) కార్మికులు సహజముగా సంఘములను స్థాపించికొని తమ హక్కులను గాపాడుకొనుటకై మరియు ఉన్నతస్థితి బొందుటకై, పోరాటము సలుపుట కభిలషించుచుండిరి పూర్వకాలమున గృహపారిశ్రామికుల యొక్కయు మరియు ప్రవీణులైన, కార్మికసంఘము లుండెను గాని, అవి చెదిరిపోయెను. కార్మికుల కీసంఘములలో జ్ఞాపకముండుటచే, నూతన సంఘములను ఏర్పరచుటయందు ప్రోత్సాహము గలిగియుండెను. ఇట్టికార్యములను పరిపాలక వర్గము సులభముగా జరుగనీయలేదు. ఫ్రెంచి విప్లవముచే భయమునొంది వీరు కొన్ని చట్టములను నిర్మాణించిరి. ఈచట్టముల పేరు కాంబినేషన్ చట్టములు. వీనికార్మికులు ఒకచోటికి తమ కష్టనిష్ఠూరములను ఆలోచించుటకు నరకాశ మీయకపోవుట యే వీనియుద్దేశము లా అండు ఆర్డర్ ఇప్పుడు భారతదేశమునందు జరిగినట్లే, అప్పుడుగూడా అధికారవర్గమునందలి అల్పసంఖ్యాకులకు, బాధ బాయకముగా నుండెను.

కార్మికుల సమ్మేళనపు హక్కులను ప్రతికూలించు చట్టములు వారిదేశమునందేమియు మార్పుగావింపలేదు అది వారిని పురిగొల్పుటయే గాక ప్రాణనిర్భయ ప్రోత్సాహకులుగా జేసివైచెను, వారు రహస్యసంఘములను స్థాపించి రహస్యములు వెల్లడికాకుండుటకు ఘోరప్రమాణములను గైకొనుచు అర్ధరాత్రి వేళల నిర్జనప్రదేశములయందు స్థలమున సమావేశము చేయుచుండిరి. సంఘద్రోహములచే వారు పట్టుబడిన ప్పుడు విప్లవ అభియోగములకై విచారింపబడి కఠినశిక్షలకు గురియగు చుండిరి. కొన్ని సమయములందు వారు కోపముచే యంత్రములను నాశనముజేసి కర్మాగారములకు నిప్పంటించుటయే గాక, తమ యజమానులలో కొందరిని, హత్య గావించిరి తుదకు ౧౮౨౫ సంవత్సరమున కార్మికసంఘములపై గల ఆటంకములు కొన్ని నిర్మూలింప బడుటచే ప్రేడు యూనియనుల స్థాపనము మొదలాయెను ఈ సంఘములు ఎక్కువవేతనముల బొందు కార్మిక ప్రవీణులచే స్థాపింపబడెను అధిక సంఖ్యాకులైన సామాన్య కార్మికులు ఎంతయో కాలమువరకు సంఘరూపముగా కూర్చబడలేదు సమిష్టిలాభమున్ను మరియు సమిష్టి కర్తృత్వముచే కార్మికుల పరిస్థితిని బాగుచేయు యుద్దేశము గలదిగా కార్మికోద్యమము ట్రేడుయూనియనుల రూపము దాల్చినది సహ్యగట్టు యథార్థమే కార్మికులకు ఏకైక యాయుధముగా నుండెను పని చేయుటమాని వారు కర్మాగారములను, పని చేయు స్థలములకు స్వస్తి చెప్పుచుండిరి. కార్మికులకు గల గొప్పఆయుధము కైవసమైనప్పటికి, యజమానులకు అంతకంటెను శక్తివంతమైనఆయుధముండెను ఉపవాసములచే వారిని లొంగునట్లుచేయుచుండిరి కార్మికవర్గ పోరాటమునందు, కార్మికులెంతయో త్యాగముజేసినప్పటికిని, లాభములు స్వల్పములుమాత్రమే యుండెను వారికి ఓటుహక్కు లేకుండుటచే, పార్లమెంటు యందు ప్రాతినిధ్యము లేకుండెను, ౧౮౩౨ సంవత్సరపు సుప్రసిద్ధ సంస్కరణ చట్టము గురించి ఎంతయో యల్లరిజరిగినప్పటికిని, అది ధనవంతులైన మాధ్యమిక తరగతి వారికే ఓటు హక్కు నొసంగినది. కార్మికులకే గాక మాధ్యమిక క్రిందితరగతివారికి గూడ ఓటు అధికారము కల్గింపబడలేదు.

ఇదేకాలమునందు మాంచెస్టరు యందలి కర్మాగార యజమానులలో నొకడు ధార్మిక బుద్ధిగలవా డుద్భవించెను. ఈతడు కార్మికుల దుర్భరస్థితికి జాలిబొందెను ఈ ధార్మికుని పేరు రాబర్టుఓవన్. ఈతడు తన కర్మాగారము యందెన్నియో సంస్కరణలను ప్రవేశపెట్టి తన కార్మికులస్థితిని బాగుపరచెను, తన వర్గపు యజమానులయందు ప్రబోధము సలిపి, పోరుబాదనచే వారియందు హృదయ పరివర్తనము కలుగజేసి, కార్మికులను మంచిదృష్టితో జూచు నటుల యేర్పాటుజేసెను కొంతవరకితని మూలమునసే మిల్లుయజమానుల దురాశ స్వార్థము నుండి కార్మికులను రక్షించుచట్టము శాసింపబడెను ఈచట్టము ప్రకారము చిన్న వయస్సుగల బిడ్డలతో దినమునకు తొమ్మిదిగంటలకంటె నెక్కువపని చేయకుండుటకై నిర్బంధముగావింపబడెను ఈ అనుకూలతను గమనించిన ఆకాలమునందు కార్మికులు గురియగుచున్న కఠిన పరిస్థితులు కొంతవరకు నీకు బోధ పడగలదు.

సోష్యాలిజం అను పదమును ప్రప్రథమమున ఉపయోగించినది రాబర్టు ఓవన్ యనిచెప్పుకొందురు. ధనికులకును బీదలకును మధ్యనుండుభేద నిర్మూలించునట్టియు ఆస్తిని సాధ్యమైనంతవరకు సమముగా విభజించు యభిప్రాయము. ప్రాతదినాలు పూర్వకాలమునందెందరో దీని ప్రవచించియుండిరి ప్రథమ మానవ సంఘములందు దొకవిధమైన సామ్యవాదము అమలునందుండియుండెను సంఘము గ్రామము భూమియందును, ఇతర ఆస్తియందును సమిష్టి-అధికారము గలిగియుండెను. దీనినే ప్రిమిటివ్ కమ్యూనిజం యని యందురు ఇది భారతదేశమునందు మరియు ఎన్నియో ఇతర దేశములందును గలిగియుండెను

(ఇది పండిత జవహర్‌లాల్ నెహ్రూగారి విరచితమైన "The Glimpses of World History" అను చరిత్రగ్రంథములో ౧౦౩ వ అధ్యాయము)

—